504) దేసాళం/కేదారగౌళ

ప॥ నీవే రక్షింతువుగాక నిన్ను నమ్మితిమి నేము। దైవమవి నీ వుండగ తగ మాదె బ్రదుకు॥

చ॥ కోరి వొకరాతివీరు గొల్చి బతికి నొకడు।పైరు వొక్కచెట్టువెట్టి బతికేననీ నొకడు।
కూరిమి బాము చేపట్టుకొని బతికీ నొకడు। శ్రీరమణునిదాసులచేతిదేపో భాగ్యము॥

చ॥ ఇసుమంతమన్ను వట్టి యేచి బతికీ నొకడు। పసురము నింట గట్టి బతికేననీ నొకడు।
పసగా వేలె డినుము పట్టి బతికీ నొకడు। వసుధేశ నీవు గలవారి కేమిగడమ॥

చ॥ ఆకు నలము గసవు నంటి బతికీ నొకడు। లోకులు పెక్కుపాయాల లోలులై బతికే రదే।
యీకడ శ్రీవేంకటేశ ఇవెల్లా నీమహిమలే। చేకొని నీమరగుచొచ్చినవారే ఘనులు॥